

## మారనున్న రోడ్ల రూపురేఖలు

◆ హ్యామ్ పథకం కింద జడ్చర్ల నియోజకవర్గంలో 20రోడ్లకు నిధులు
◆ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెల్లడి



**జడ్చర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యామ్ రోడ్ల అభివృద్ధిలో భాగంగా జడ్చర్ల నియోజ కవర్గంలోని ఆరు మండ లాల పరిధిలో తొలి విడతగా 20రోడ్లపనులను ప్రభుత్వం మం జూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ రోడ్లను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. హ్యామ్ రోడ్ల పనులను చేపట్టడానికి తొలివిడతగా సర్కిల్ కు రూ.421 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ రోడ్లు పంచాయితీరాజ్ శాఖ ద్వారా మంజూరు కాగా ఆర్ అండ్ బీ నుంచి కూడా మరిన్ని రోడ్లు మంజూరుకానున్నాయని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయాల్సిన రోడ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం నియోజకవర్గంలో 20 రోడ్లను హైబ్రీడ్ -మిగతా3లో..



ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## ఎలాంటి ఆటంకం లేకుండా ఇంటి బిల్లులు మంజూరు

**ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు అవుతున్నాయని లబ్ధిదారులు ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన గొల్ల శ్యామలమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇబ్బంది పడాల్సిన - మిగతా3లో..



వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, అధికారులు

## పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు రెవెన్యూ గ్రామాల ఆధారంగా 2002 సంవత్సరం ఓటర్ జాబితా ఆధారంగా 2025 ఓటర్ జాబితా లేదా ప్రకారం పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ద్వారా ఇటీవలే గుర్తించిన ఏ,బి,సి,డి క్యాటగిరిలు విభజించిన పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల జాబితాలో నుండి ఏ క్యాటగిరి జాబితా ప్రకారం సి,డి క్యాటగిరి జాబితా నుండి కుటుంబ సభ్యుల -మిగతా3లో..

### కంఠ మహేశ్వర స్వామి,సురమాంబ శిల

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, అక్టోబర్25,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎస్.వి.ఎస్.మెడికల్ కళాశాల వెనుక దేవునిగుట్టపై నూతనంగా శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వరస్వామి,సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ఠ చేసిన దేవాలయంలో శనివారం రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య,డైరీ అభివృద్ధి, క్రీడలు యువజనశాఖమంత్రి వాకిటి శ్రీహరి,మహబూబ్‌నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డితో కలిసి సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. దేవాలయంకు చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వాదం అందచేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యా దవ్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, జిల్లా ఒలింపి క్ సంఘం అధ్యక్షులు ఎస్.పివెంకటేష్‌మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,తదితరులు ఉన్నారు.



స్వామి వారిని దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యే




# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## మత్స్యకారుల అభ్యున్నతికి చర్యలు

◆ రూ.94కోట్లతో 84కోట్ల చేపల విడుదల
◆ 33జిల్లాల్లో కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటుకు ఆదేశం
◆ రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య, డైరీ అభివృద్ధి,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
◆ హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ హేమ సముద్రం చెరువులో చేప పిల్లలు వదలిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే యెన్నం,కలెక్టర్ విజయేంద్ర బోయి



చెరువులో చేపపిల్లలను వదులుతున్న మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే యెన్నం,కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్య పరిశ్రమపై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి,ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజనశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య, డైరీ అభివృద్ధి,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మత్స్యకారులకు 100శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం, ఇబ్రహీంబాద్‌లోని హేమ సముద్రం దగ్గర మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై హేమ సముద్రంలో ఒక లక్ష 80 వేల చేపలు పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో చేపలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు కు డి.పి.ఆర్. రూపొందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదుల మధ్యన ఉన్న అన్ని చెరువులలో ఎన్నడూ లేనివిధంగా 94 కోట్ల రూపాయల విలువైన 84 కోట్ల చేప పిల్లలను సుమారు 26వేల చెరువుల్లో, 29 కోట్ల రూపాయల విలువైన 10 కోట్ల రోయ్యలను 300 నీటి వనరుల్లో విడుస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మత్స్య శాఖకు బడ్జెట్ పెంచాలని కోరడం జరిగిందని,మార్చి నెలలో కేటాయించే బడ్జెట్ మళ్లీ వచ్చే మార్చిలో కేటాయింపులు జరుగుతాయని,కాని మంత్రిగా కోరిన వెంటనే 123 కోట్ల కేటాయింపు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో మత్స్య రంగం పై ఆధారపడ్డ 5 లక్షల మత్స్యకారులు, మత్స్య సహకార సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి,ఉపాధి కల్పించేలా ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతుల నుండి వడ్లను కొని బియ్యం తయారుచేసి చౌక ధర దుకాణాల ద్వారా పేదలకు కుటుంబంలో ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేసిన విధంగానే చేపలను ఎండ బెట్టి పౌడర్ తయారీ చేసి పాఠశాలల పిల్లలకు ఆరోగ్యంగా ఉండేలా సరఫరాకు ఆలోచన చేసి అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో చిన్న సైజు చేపలు పంపిణీ చేసే వారని అన్నారు. పారదర్శకంగా చెరువు వద్ద చేపల సంఖ్య,ఖర్చు,మత్స్య సహకార సంఘం,ఎస్. ఐ పేర్లు,ఫోన్ నంబర్ లతో బోర్డ్ లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు,రొయ్యంపిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకార సహకార సంఘాల్లో మత్స్యకారులకు సభ్యత్వం కల్పిస్తామని అన్నారు. మత్స్య కారులకు చేపల విక్రయానికి 60 మొబైల్ వాహనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన ఆత్మబంధువు క్యాబినెట్ లో ఉన్నారని, మన సమస్యలు ఏవి ఉన్న ముఖ్యమంత్రి గారిని ఒప్పించి సాధించే వ్యక్తి మన మంత్రి శ్రీహరి అని ఆయన అన్నారు. సర్పంచ్ నుంచి అంచెలంచెలుగా ఎదిగి నేడు రాష్ట్ర మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరి గారికి కొన్ని కోట్ల మంది భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ను రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అప్పజెప్పారని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ పాయింట్ లేనందువల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని, చేపలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రి ని కోరారు. మీకోసం ఎంతో చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రాష్ట్ర మత్స్య సహకార పెడరేషన్ అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్,, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్,ఆర్.డి.ఓ.నవీన్, శాఖ ఏ.డి.రాధా రోహిణి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

### లక్ష్యం ఎంచుకొని

## కష్టపడాలి

◆ కలెక్టర్ విజయేందిర బోయి
◆ హన్వాడ మండలంలో కలెక్టర్ పర్యటన
◆ పీహెచ్‌సీ, కస్తూర్బా తనిఖీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, 25,ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం హన్వాడ మండలంలో కె.జి.బి.వి ని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్వాడ మండల కేంద్రం లో కె.జి.బి.వి ని తనిఖీ చేశారు ఆరవ తరగతి విద్యార్థులతో విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై - మిగతా4లో..



విద్యార్థుల చేతి గోళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

### రైతుల సంక్షేమం అభివృద్ధి దిశగా

## కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది

**నారాయణపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హర్యాణ మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతుల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడంలో భాగంగా రైతుల ఖాతాల్లోకి నేరుగా సబ్సిడీలు ఆర్థిక సహాయం జమ చేయడం ద్వారా పారదర్శకతతో వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు సోలార్ పవర్ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ప్రధాన్ మంత్రి ధన్ యోజన క్రింద విద్య వైద్యం ఉపాధి మహిళా సాధికారత రంగాల్లో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. ప్రజల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. అలాగే జీఎస్టీ తగ్గింపు, డిజిటల్ అభివృద్ధి ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని ప్రజలకు తిరిగి అందించే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. డిజిటల్ ట్రాన్సాక్షన్ల పెరుగుదల వల్ల జీఎస్టీ ద్వారా కోట్ల ప్రయోజనం వినియోగదారులకు చేరిందని ఆయన చెప్పారు. వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులకు మార్కెట్ లింకేజీ విత్తనాలు ఎరువులు నీటి వనరుల అందుబాటు కోసం వివిధ పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు.బీసీ రిజర్వేషన్ అంశంపై మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం స్పష్టమైన ఆలోచనతో ముందుకు రావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ అంశం కోర్టులో ఉందని దీని పరిష్కారానికి పార్లమెంట్ చట్టం తీసుకురావడం అవసరం అని అన్నారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు కలసి ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఏకాభిప్రాయంతో ముందుకు రావాలని దత్తాత్రేయ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య, సీనియర్ నాయకులు నాగురావ్ నామాజీ, కొండయ్య స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

### మహబూబ్‌నగర్

## పేరు నిలబెట్టాలి

◆ మైనార్టీ విద్యార్థులకు వరవ జీకే ఇనిస్టిట్యూట్
◆ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
◆ రూ.30లక్షలతో నూతనంగా సీసీ రోడ్డు ప్రారంభం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 25,ప్రభాతవార్త:** జీకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణ తోటి చదువుకొని జీవితంలో స్థిరపడి మహబూబ్‌నగర్ పేరును నిలబెట్టాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూ.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రారంభించారు. అనంతరం కళాశాల లైబ్రరీ హాల్లో జరిగిన ఒరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో మహబూబ్‌నగర్‌కు ఎన్నో గొప్ప గొప్ప విద్యాసంస్థలు వచ్చాయని అందులో భాగంగా ఐఐఐటి కళాశాల ఒకటని అన్నారు. అంతే కాకుండా పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్,లా కళాశాలతో పాటు మైనారిటీ విద్యార్థుల కోసం జీకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల రావడం జరిగింది అని ఆయన చెప్పారు. త్వరలో మరిన్ని కొత్త విద్యాసంస్థలు మహబూబ్‌నగర్ తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మహబూబ్ నగర్ త్వరలోనే ఎడ్యుకేషనల్ హబ్‌గా మారబోతుందని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లో సుమారు 3 లక్షల మంది మైనారిటీ విద్యార్థులు ఉన్నారని, మైనారిటీ విద్యార్థులు, పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరాలన్న లేదా హైదరాబాద్ లోని కళాశాలలో - మిగతా4లో..

### గుర్తుతెలియని

## శిశువు మృతదేహం లభ్యం

**బాలానగర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన ఓ శిశువు మృతదేహాన్ని కవర్లో చుట్టి భవాని మాత ఆలయ సమీపంలోని మురికి కాలువలో వదిలేసి వెళ్లిపోయారు. పెళ్లి కానీ యువతికి పుట్టిన శిశువు అయి ఉండొచ్చని స్థానికులు అనుకుంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి జగన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ గోపాల్ రెడ్డి ఆదివారం తెలిపారు.



శిశువు మృతదేహం

## జలదిగ్బంధంలో వనపర్తి ప్రజలు...!

**భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ళు రోడ్లు భవనాలు**
**మర్రికుంట చెరువు అలుగు నీళ్లను దారి మలపడంతో ప్రజల కష్టాలు**
**మర్రికుంట చెరువు వల్ల వనపర్తికి ముప్పు..!**
**అవసరం లేని చోట కల్వర్టు నిర్మాణం**
**పెబ్బేరు ప్రధాన రహదారి పై రాకపోకలకు తీవ్ర అంతరాయం**
**జిల్లా కేంద్రంలో పర్యటించిన బిజెపి పార్టీ బృందం**

**వనపర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి పెబ్బేరు ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మరికుంట చెరువు నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న అలుగు నీటి ధాటికి పలు కాలనీల ప్రజల ఇబ్బందులను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, ప్రధాన కార్యదర్శి పెద్దిరాజులతో కూడిన బిజెపి పార్టీ బృందం మర్రికుంట చెరువు నుంచి రోడ్డుపై ఏరులై పారుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ గతంలో మర్రికుంట చెరువు కింది సాగు భూములకు మూడు తూముల ద్వారా సాగునీరు పారేదని రాను రాను జిల్లా కేంద్రం విస్తరించడంతో వివిధ ప్రాంతాల ప్రజలు పెద్దయెత్తున ఇళ్లను నిర్మించుకోవడంతో పెద్ద కాలనీగా 9వ వార్డుగా మారడం, సాగు భూములు లేకపోవడంతో తూములను మూసి వేయడం జరిగిందని అయినప్పటికీ అలుగు పారే మార్గం కాకుండా దారి మళ్లించి కాంట్రాక్టుల కొరకు పార్టీలు మారే నాయకులు చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం ఉపయోగం లేకుండా పోయిందని విమర్శించారు. జిల్లా కేంద్రం నుండి కర్నూల్ వెళ్లే ప్రధాన రహదారిగా, జిల్లాకు గుండెకాయ లాంటి జిల్లా కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయం మెడికల్ నర్సింగ్ కళాశాలలు నూతనంగా కోర్టు భవనాల సముదాయ నిర్మాణం కోసం శంకుస్థాపన కేంద్రీయ విద్యాలయం కూడా అక్కడే నిర్మాణం చేపట్టడం, భవిష్యత్తులో ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలు మరికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న సందర్భంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని, నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు పై జిల్లా కలెక్టర్,ఎస్పీ, శాసనసభ్యులు రాజకీయ ప్రముఖులు నిత్యం రాకపోకలు చేస్తున్నప్పటికీ రోడ్డుపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు తీవ్ర అంతరాయం జరిగిన ప్రభుత్వం స్పందించడం లేదని బిజెపి పార్టీ నాయకులు మున్నూరు రవీందర్ డి.నారాయణ పెద్దిరాజు, తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే చెరువు వరద ఉధృతి సమస్య పరిష్కారం కాలేదని గత రెండు వారాల క్రిందట కురిసిన వర్షాలకు ఎదురైన సమస్యలపై బిజెపి పార్టీ వెలుగులోకి తెచ్చినా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పట్టించుకోలేదని చెరువు నీరు అస్తవ్యస్తంగా ప్రవహించడంతో ఐజయ్య కాలనీ, సాగర్ కాలనీ, భగీరథ కాలనీల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నా అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పట్టణ మున్సిపాలిటీలో మున్సిపల్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మరొకపక్క ఇరిగేషన్ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల గత వర్షాకాలం సీజన్ లో కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్ళు రోడ్లు భవనాలు, మున్సిపాలిటీ రోడ్లు ఇప్పటికీ మరమత్తు చేయలేదని కాంట్రాక్టు పనులు కమిషన్ల పై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని మర్రికుంట చెరువు నీళ్లు ప్రస్తుతం వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడటం లేదని ఆలుగుపారే మార్గాన్ని మార్చి వేరే ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణ పాపం వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని అలుగునీరు ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడ నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో జరిగిన అక్రమాలు అవినీతి పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, సీనియర్ నాయకులు దాసరాజు ప్రవీణ్, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవికుమాన్, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, కోశాధికారి కూన శ్రీకాంత్, కడమంచి శివ, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుమీదలో ప్రవహిస్తున్న నీటిలో నిరసన



చెరువు అలుగును పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

## విద్యావ్యవస్థపై సర్కారు నిర్లక్ష్యం

**- పీయూ ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

**మహబూబ్‌నగర్, అక్టోబర్25, ప్రభాతవార్త :** విద్యార్థుల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలలో రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ కో కన్వీనర్, యూనివర్సిటీ కార్యదర్శి కృష్ణ కుమార్ రవితేజ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ క్షీణిస్తోందని, విద్యా శాఖకు మంత్రి లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల కాకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, వెంటనే సర్కారు నిధులు విడుదల చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంగీత, శరత్, హరికృష్ణ, గోపి, అర్జున్, నందిని, రేణుక, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



పీయూ ఎదుట నిరసన తెలుపుతున్న ఏబీవీపీ విద్యార్థులు

## గో రక్షక్ ప్రశాంత్ దాడిపై నిరసనలు

**పెబ్బేరు హిందూ జాగృతం ఆధ్వర్యంలో ర్యాలీ,రాస్తారోకో**

**ఎంఐఎం కార్యకర్తలపై దాడి చేస్తాం : పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులు**

**పెబ్బేరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** గో రక్షక ప్రశాంతపై జరిగిన దాడిని ఖండిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో హిందూ జాగృతం సభ్యులు, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందూ కార్యకర్తలు మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించే వరకు గోమాతకు రక్షణ లేకుండా ఉంటుందని. వెంటనే గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోరక్షకు ప్రశాంతపై దాడి చేసిన ఎంఐఎం పార్టీ కార్యకర్తను నిజాంమాబాద్ లో జరిగిన రియాజ్ ఎన్కౌంటర్ లాగే ఎంఐఎం కార్యకర్తపై కూడా ఎన్‌కౌంటర్ చేయాలని పెబ్బేరు హిందు కార్యకర్తలు తెలియజేశారు. అలా చేయకుండా ప్రభుత్వం ఎంఐఎం గుండాలకు సపోర్టుగా ఉంటే ఎంఐఎం గుండాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.


గోరక్షక్ ప్రశాంత్ పై చేసిన దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులు

## నవాబుపేట మండలానికి 3బీటీ రోడ్లు

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అంటున్న నాయకులు**

**నవాబుపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం హ్యామ్ పథకంలో భాగంగా కొత్త రోడ్ల ఫార్మేషన్ తొలి విడతలో భాగంగా మండలానికి నాలుగు బీటీ రోడ్ల మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో నవాబుపేట మండలం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రస్తుతం నవాబుపేట మండలంలో3, బాలానగర్ మండలంలో4, రాజాపూర్ మండలంలో4, జడ్చర్ల మండలంలో4, మిడ్జిల్ మండలంలో 3,ఊర్కొండ మండలంలో 2రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఒక ప్రటక ప్రకటనలో చెప్పారు. నవాబుపేట మండల పరిధిలో త్వరలోనే రోడ్డు పనులు బీటీ రోడ్లను 1 నవాబుపేట నుంచి లింగంపల్లి మీదుగా బాలానగర్ వెళ్లే రోడ్డు, 2 రుద్రారం నుంచి కూచూరు మీదుగా మల్ రెడ్డిపల్లికి వెళ్లే రోడ్డు,3 నవాబుపేట నుంచి పోమాల్ మీదుగా కేశవరావుపల్లికి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి మంజూరు చేయలేని బీటి రోడ్ల మంజూరులో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అండతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అన్నారు.


బిటి రోడ్డు వేస్తున్న దృశ్యం

## పిఆర్‌టియు టిఎస్ ఉప్పునుంతల మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఉప్పునుంతల, అక్టోబరు 25 ప్రభాతవార్త :** పిఆర్‌టియు టిఎస్ ఉప్పునుంతల మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల మండలంలో జరిగిన పదోన్నతుల్లో పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి పదోన్నతి పై బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నూతన అధ్యక్షునిగా ఎండి ఆమీర్ పాషా, ప్రధాన కార్యదర్శిగా కె. రాజ వర్ధన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. బిచ్చునాయక్, ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్ రెడ్డి, జిల్లా పూర్వ అధ్యక్షులు బల్బుర్ రామచంద్ర రావు, పిఆర్‌టియు టిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మేడి పురి మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా, జిల్లా బాధ్యులు నీల శ్రీధర్, అశోక్ రెడ్డి, సంఘ సీనియర్ సభ్యులు నరసింహారెడ్డి, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సురేందర్, గోపి, జంగయ్య, బుచ్చయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.


మండల పిఆర్‌టియు టిఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

## కర్నూల్‌లో ట్రావెల్స్ బస్సు ఘటన బాధాకరం

**జిల్లా ప్రధాన కార్యదర్శి వై. కిషన్ రావు**

**దేవరకద్ర, అక్టోబరు 25 ప్రభాతవార్త:** కర్నూల్ లో ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన బాధాకరమని జిల్లా ప్రధాన కార్యదర్శి వై.కిషన్ రావు అన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి వై. కిషన్ రావు తీవ్ర దిగ్భ్రంతి వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు, క్షతగాత్రులకు 2 లక్షలు, ఎక్స్ గ్రేషియా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కర్నూల్ లో ప్రవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని వై.కిషన్ రావు డిమాండ్ చేశారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని, ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని జిల్లా ప్రధాన కార్యదర్శి వై.కిషన్ రావు చెప్పారు.

## గ్రామాలలో కొనసాగుతున్న ఈ కెవైసి

**ఉప్పునుంతల, అక్టోబరు 25 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఈకెవైసీ ఫీల్డ్ అసిస్టెంట్లు లక్షాన్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో ఎంపిడిఓ మోహన్ లాల్, ఎపిఓ పర్వతాలు ఆధ్వర్యంలో మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాలలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి ఈ కేవైసీ చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతిష్టాత్మంగా తీసుకున్న ఈకెవైసీ లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని ఎంపిడిఓ మోహన్ లాల్,ఎపిఓ పర్వతాలు తెలిపారు. ఉప్పునుంతల గ్రామపంచాయతీ పరిధిలో 1280 మంది కూలీలకు గాను ఇప్పటి వరకు 960 మందికి ఈకెవైసీ చేసినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య తెలిపారు.



# మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన..!

**జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన**

**252 మంది ప్రజలు, యువత, పోలీసులు..**

**రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి**

**ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ**

వనపర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పోలీసుకార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, వేణుగోపాల్, చిన్నంబావి ఎస్సై, జగన్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, మార్గ్ణ పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు, వివిధ విద్యార్థిసంఘాల యువత నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా పాల్గొని 252 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజం కోసం,దేశం కోసం,రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరూ పోలీసు అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. పేదప్రజలు, బాధితులకు సత్వర న్యాయం అందించడం,ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు.అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని అన్నారు. ఒక్క రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం సాధ్యమవుతుందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి ప్రతీ 5 నెలలకొకసారి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహవంతంగా మారుతుందని అన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.రక్తదానం చేసిన రక్త దాతలకు ఎస్పీ ప్రశంసా పత్రం, పండ్లు పంపిణీ చేశారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా 252 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, సేకరించి రక్తాన్ని నిస్వార్థ ఆర్గనైజేషన్ డబ్ల్యుఎస్ఓ హైదరాబాద్ సహకారంతో ఇండియన్ ప్రీవేంట్యూ మెడిసిన్ (ఐపిఎం) నారాయణ గూడ హైదరాబాద్ బ్లడ్ బ్యాంకుకు అందజేయడం జరిగింది. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి, యువకులకు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజా సంఘాల నాయకులకు వనపర్తి జిల్లా, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఅర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ, ఎం,కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్ ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, అరవింద్ జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది విద్యార్థులు, మహిళలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పత్రికా మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.


రక్తదానంలో పాల్గొన్న జిల్లా పోలీస్ అధికారులు


రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎస్పి

# సుమశ్రీ సాధన సమాజానికి స్ఫూర్తిదాయకం

**డిఎస్పీగా ఎంపికైన గోర్ల సుమశ్రీ ని సన్మానించిన జిల్లా ఎస్పీ**

**వనపర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్‌కు చెందిన గోర్ల కృష్ణయ్య, సంతోషమ్మ దంపతుల కుమార్తె గోర్ల సుమశ్రీ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపికైన సందర్భంలో, శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ సుమశ్రీ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో పోలీసువ్యవస్థలో ప్రజలకు ఆదర్శప్రాయమైన సేవలు అందించాలని ఆమెకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలను అధిరోహించడం ఎంతో గర్వకారణం. సుమశ్రీ విజయం అనేక మందికి స్ఫూర్తిదాయకమన్నారు. పోలీసు సేవ అనేది ప్రజలకు అంకితభావంతో చేయాల్సిన పవిత్ర బాధ్యత. అవినీతికి దూరంగా ఉండి నిష్పాక్షికంగా ప్రజలకు సేవ చేయడం ద్వారా మాత్రమే నిజమైన గౌరవం పొందవచ్చని. సుమశ్రీ లాంటి ప్రతిభావంతులైన యువత పోలీసుశాఖలో చేరడం సమాజానికి గర్వకారణం," అన్నారు. సుమశ్రీ తన తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, ఆశీస్సులు, గురువుల మార్గదర్శకత వల్ల విద్యా మార్గంలో నడిపిన సహకారం వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని. తల్లిదండ్రుల ప్రోత్సాహం, నిబద్ధత పిల్లల విజయానికి మూలాధారం. సుమశ్రీ విజయం అనేక యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని సుమశ్రీ తన తల్లిదండ్రుల ఆశీస్సులు, గురువుల మార్గదర్శకత వల్లనే ఈ స్థాయికి చేరుకున్నారని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో సుమశ్రీ తల్లి సంతోషమ్మ, మాదిగ దండోరా రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, కోళ్ల వెంకటేష్, సామాజిక కార్యకర్త, సోమశేఖర్, బంధువులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.


డీఎస్పీగా ఎంపికైన సుమశ్రీని సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ

## పేద ప్రజలకు అండగా నిలిచిన కామ్రేడ్ రాములు

**వీపనగండ్ల అక్టోబర్ 25,ప్రభాతవార్త;** పేద ప్రజలకు అండగా నిలిచిన కామ్రేడ్ పెద్ద రాములు ఎంతో త్యాగశీలి అని ఆ పార్టీకి చెందిన నాయకులు ఆయన మరణం సందర్భంగా అన్నారు. సిపిఎం వీపనగండ్ల పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కామ్రేడ్ పెద్ద రాములు అనారోగ్యంతో చనిపోయిన సందర్భంగా వారి భౌతికాయానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, తూముకుంట భాస్కర్ రెడ్డి, మహమూద్, మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి ఇతర గ్రామ పార్టీ నాయకులతో కలిపి పార్టీ జెండాను కప్పి, పూలదండ వేసే నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో కీలక బాధ్యతలు వహించిన పేదప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన ఉద్యమంలో అనేక ఆటుపోట్లను దాడులను ఎదుర్కొని పార్టీ ఎదుగుదల కోసం గ్రామ అభివృద్ధి కోసం దాదాపు 40 సంవత్సరాలపాటు కృషి చేసి, ఉపసర్పంచ్ పనిచేసిన కామ్రేడ్ మధుగని (పెద్ద)రాముడు మరణం పార్టీకి తీరని లోటు. వారి మరణానికి సంతాపం తెలియజేస్తున్నాను. జోహార్ కామ్రేడ్ పెద్ద రాముడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్,కేవిపిఆర్ నాయకులు మురళి, పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి, సిహెచ్ వెంకటయ్య, మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్, చిన్న రాముడు, ఆంజనేయులు వెంకన్న ,రామకృష్ణ, నవీన్, రాముడు ,రామన్ గౌడ్, రఘు, నాగరాజు, శరత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమతి స్వామికి సువర్ణ కాంతులు, నేడు అలంకారోత్సవం

**చిన్న చింతకుంట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** పల్లె ప్రజల ఆరాధ్య దైవం, తిరుమల వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా నేడు శ్రీ కురుమతి స్వామికి సువర్ణ కాంతులతో భక్తులకు దర్శనం ఇస్తారు. స్వామివారికి ముక్కెర రాజవంశీయులు చేయించిన విలువైన ఆభరణాలతో స్వామివారికి అలంకరిస్తారు. వనపర్తి జిల్లా ఆత్మకూరులోని ఎస్బిఐలో భద్రపరిచిన స్వామివారి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మదనాపూర్ మండలం కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చేరుకుంటాయి. అక్కడ ముక్కెర వంశపు రాజవంశీయులు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం వారి స్వగృహంలో స్వామివారి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. స్వామివారి ఆభరణాలను ఊరేగింపుగా కొండ పైకి చేర్చుతారు. అక్కడ ఆభరణాలను స్వామివారి అలంకరిస్తారు. స్వామివారికి రత్నాలు పొదిగిన కిరిటాలు, వజ్రపు రాళ్లు, పచ్చలు పొదిగిన మొలగజ్జలు, హస్తాలు, శంకు చక్రాలు, భుజ కిరీటాలు, మకర కుండలాలతో స్వామి వారు నిలువెత్తు సువర్ణభూషితుడై భక్తులకు దర్శనం ఇస్తారు. ఉదయం ఆత్మకూరులో ప్రారంభమై ఆభరణాల ఊరేగింపు సాయంత్రం కురుమూర్తి కొండలకు చేరుతాయి. అక్కడ ఆభరణాలను లెక్కించి ఆలయ అర్చకులకు అప్పగిస్తారు. ఈ అలంకార ఉత్సవానికి మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆభరణాల ఊరేగింపుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు.


స్వామివారి ఆభరణాలు



## బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలి

**- కపిలవాయి దిలీప్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ ఆర్‌ఎల్డీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు**

**కల్వకుర్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సామాజిక తెలంగాణ ధ్యేయంగా దక్షిణ తెలంగాణ యాత్రలో భాగంగా ఆర్‌ఎల్డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిల దిలీప్ కుమార్ పేర్కొన్నారు. రథయాత్ర కల్వకుర్తి పట్టణం మహబూబ్‌నగర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, సామాజిక తెలంగాణ ధ్యేయంగా ఎస్సీ,ఎస్టీ, బీసీలు అందరికీ న్యాయం జరగాలని, ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని కోరారు. అదే విధంగా రాబోయే కాలంలో బీఫాంలో అడిగే స్థితి నుండి బీఫాంలో ఇచ్చే స్థితికి రావాలని ఆర్‌ఎల్డి పార్టీ ఖచ్చితంగా సామాజిక న్యాయం పాటిస్తూ టికెట్లు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాజేందర్, కనుగుల జంగయ్య, సదానందం గౌడ్, గోపాల్, రమేష్ బాబు, శ్రీనివాసులు, శేఖర్, రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దిలీప్ కుమార్

## కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**దామరగిద్ద,అక్టోబరు25 ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉందని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. శనివారం దామరగిద్ద మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి వివిధ గ్రామాలకు సంబంధించి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తిరుపతయ్య, పిఎస్ఎ చైర్మన్ పుట్టి ఈదప్ప, కాంగ్రెస్ నాయకులు శరణ్ నాయక్, ఖాజా మియా, కనికిరెడ్డి, బర్ల ఆనంద్, వెంకట్రాంరెడ్డి, వినోద్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొ న్నారు. పాఠశాల కిచెన్ షెడ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామరగిద్ద మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో స్థానిక ప్రభుత్వ పాఠశా లలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్‌ను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వంట సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

## ఎండోమెంట్ మంత్రికి ఎమ్మెల్యే జీఎంఆర్ ఆహ్వానం

**భూత్పూర్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖాను దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధు సూధన్‌రెడ్డి(జీఎంఆర్) మహబూబ్‌నగర్ జిల్లాలోని పేదల తిరుపతిగా పేరొందిన శ్రీకురుమూర్తి వార్షిక బ్రహ్మోత్సలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను మంత్రి కొండా సురేఖాను శనివారం హైదరాబాద్ లో స్వయంగా కలిసి ఆహ్వానించారు.ఎమ్మెల్యే జీఎంఆర్ వెంట కురుమూర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ గౌనిగోవర్ధన్‌రెడ్డితో పాటు దేవస్థాన ఈఓ ఉన్నారు.



## యువకుడు ఆత్మహత్య

**బాలానగర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని జీడిగుడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పంచాంగుల గడ్డ తండాలో వారం రోజుల క్రితం కేతావత్ విష్ణు (25) కుటుంబ కలహాల నేపథ్యంలో, మనస్థాపం చెంది గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం షాద్నగర్లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. చిన్న వయసులోనే విష్ణు మృతి చెందడంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


విష్ణు (ఫైల్)

## మీట్యతండాలో వివాహానికి హాజరైన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్


వివాహ వేడుకలో పాల్గొన్న లిక్కి నవీన్‌గౌడ్

**భూత్పూర్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మీట్యతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ నాయక్-శాంతిల వివాహం శనివారం ఘనంగా జరిగింది.ఈ వివాహానికి భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్ హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.నవీన్ వెంట కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు,లాలూ నాయక్,బజారు పరుశురాం, అఫ్రోజ్, యాదయ్య(జగన్),వినయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## వివాద స్థలాన్ని పరిశీలించిన రెవిన్యూఅధికారులు

**ఉప్పునుంతల, అక్టోబరు 25 ప్రభాతవార్త :** శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలోని వెల్టూర్ స్టేజ్ వద్ద సంత స్థలంలో నెలకొన్న వివాదాన్ని శనివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం నాయక్ పరిశీలించారు. వివాదం జరుగుతున్నట్లు తెలుసుకున్న రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలించిన నివేదికను తహసీల్దార్‌కు నివేదిక అందజేయున్నట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం నాయక్ తెలిపారు. పరిశీలించిన వారిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం నాయక్‌తో పాటు జిపిఓ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్స్‌లో ఈసీసీ


అంగన్వాడి సెంటర్లో ఈసీసీడేను జరుపుకుంటున్న విద్యార్థులు

**వీపనగండ్ల అక్టోబర్ 25, ప్రభాతవార్త;** అంగన్వాడి సెంటర్లో ఈసీసీ ఈసీసీ డే ను శనివారం నాడు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ప్రతి నెలలో నాలుగోవ శనివారం జరుపుకోవడం జరుగుతుంది. పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్స్ పిల్లలతో కథలు చెప్పించడం పాటలు పాడించడం వాళ్ల చేసిన రకరకాల బొమ్మలు రంగులతో గుర్తించడం వాటి పేర్లు చెప్పడం పేరెంట్స్ ముందర వాళ్ళు చేసే కార్యక్రమాలు చూపించడం తల్లి దండ్రులు సంతోష వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్‌లో భాషాభివృద్ధి కండరాల ఉత్పత్తి సృజనాత్మ కథలు పిల్లలకు ఉపయోగపడే అన్ని సెంటర్స్‌లో ఉంటాయి. పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను తప్పకుండా పంపిస్తాం. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లితండ్రులు కిశోర్, బాలికలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం..
## రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా.మెర్సీ వసంత

**నారాయణపేట, అక్టోబరు25 ప్రభాతవార్త:** నారాయణపేట చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.మెర్సీ వసంత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. డ్రైవింగ్‌ను సామాజిక బాధ్యతగా భావించాలని మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సీటు బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అదేవిధంగా మొబైల్‌లో మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని సిగ్నల్స్‌ను గమనించాలని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జి. శ్రీనివాస్, డా. షఫీక్ హైమద్,నిర్మలదేవి, సంగీత అధ్యాపకులు కేశవులు డా.కవిరాజు, కిషోర్, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, సునీత, అశోక్, రామకృష్ణ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా షష్టిపూర్తి వేడుకలు
■ హాజరైన జాతీయ, రాష్ట్ర ప్రతినిధులు, నాయకులు



షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**నారాయణపేట టౌన్, అక్టోబరు25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రతంగ్ పాండురెడ్డి రత్నమాల దంపతుల షష్టిపూర్తి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో ఆ దంపతులు మహామహుల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బిజెపి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, పాలమూరు ఎంపీ డి కే.అరుణ, మాజీ ఎంపీ ఎపి జితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రాంత, జిల్లా ప్రతినిధులు పాల్గొని సన్మానించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రతంగ్ దంపతులు బండారు దత్తాత్రేయను సన్మానించి పాద నమస్కారం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.

## ఉడుపి పెజావరమఠం వారిచే వాల్మీకి సుందరకాండ ప్రవచనాలు



మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు

**మక్తల్ టౌన్, అక్టోబరు25 ప్రభాతవార్త:** మఖ్తల్ పట్టణంలో సుప్రసిద్ధ జాంబవంత ప్రతిష్ఠాపిత పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 1,2, 3 తేదీలలో మూడు రోజుల పాటు ఉడుపి పేజావర మఠం ధర్మ ప్రచారక్ విద్వాన్ కె. రాఘవేంద్రాచార్యచే వాల్మీకి సుందరకాండ ప్రవచనం జరుగును. కావున ఈ కార్యక్రమంలో సమస్త హిందూ బంధువులు, భజన పరులు, భక్తులందరూ పాల్గొని పడమటి ఆంజనేయ స్వామి అనుగ్రహానికి పాత్రులు కాగలరని విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ పడమటి ఆంజనేయస్వామి భక్త బృందం తెలియజేశారు. సాయంకాలం 6.00నుండి7.30 వరకు ప్రవచనం తర్వాత దీపోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్య నారాయణగౌడ్, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, సహ సంయోజక్ శివ, మండల గోరక్ష సంయోజక్ శ్రీను, పరుశురాం పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్‌పై అవగాహన కార్యక్రమం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

**కల్వకుర్తి, అక్టోబర్25 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పోలీసుస్టేషన్‌లో శనివారం నాగర్ కర్నూల్ ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో అమర వీరుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా సీఐ నాగార్జున ఆధ్వరనయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐ నాగార్జున స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో ప్రతిరోజు నిర్వహించే సేవల గురించి, పోలీసుల విధుల గురించి, సీసీటీవీ, 100 డయల్, ఉమెన్ సేఫ్టీ, చట్టాలపై అవగాహన, పోలీస్ వైర్లెస్ కమ్యూనికేషన్, షి టీమ్స్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్సైలు మాధవరెడ్డి, రాజశేఖర్,ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గద్వాల్ జోన్ డిఐజిని కలిసిన ఎస్పీ డాక్టర్ వినీత్




**నారాయణపేట,అక్టోబరు25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డా. వినీత్ జోగులాంబ గద్వాల జోన్7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగాకలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ డీఐజీకి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. డీఐజీ కూడా ఎస్పీకి కొత్త బాధ్యతలపై అభినందనలుతెలిపారు. తరువాత జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ నేర నియంత్రణ చర్యలు పోలీసు విభాగం పనితీరు మెరుగుపరచడం వంటి అంశాలపై ఇద్దరూ చర్చించారు. జిల్లాలో ప్రజాభద్రత శాంతి సౌహార్ద వాతావరణం నెలకొల్పడంలో సమన్వయంతో పని చేయాలని నిర్ణయించుకున్నారు.

## పార్టీ నాయకుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణ పేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో నివసిస్తున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణని మాజీ ఎమ్మెల్యే యస్ రాజేందర్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల నారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వ్యక్తిగతంగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, అక్టోబరు25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో శనివారం డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజల్లో డిజిటల్ బాధ్యతా భావం పెంపొందించేందుకు ఇలాంటి సదస్సులు అవసరమని తెలిపారు. సైబర్ మోసాలను నివారించేందుకు ఈమెయిల్ మొబైల్ భద్రత పాస్‌వర్డ్‌లు టూఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వంటి అంశాలపై నిపుణులు వివరించారు. సైబర్ నిపుణుడు రూపేష్ మిత్తల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ డేటా ప్రైవసీని కాపాడు కోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం చివరలో ప్రశ్నోత్తరాలు జరగగా అధికారులు ఉద్యోగులు సైబర్ భద్రతపై ప్రశ్నలు అడిగి నిపుణుల సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, అధికారులు రాజేందర్‌గౌడ్, జాన్‌సుధాకర్, శంకర్ నాయక్, సుధాకర్‌రెడ్డి, రషీద్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి

**నారాయణపేట టౌన్, అక్టోబరు25 ప్రభాతవార్త :** బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ,రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయం 9 గంటల ప్రారంభం అయిన క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీఏపీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ ,అల్ట్రాసౌండ్ మెడ,అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్‌రే ఛాతీ, నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహిస్తారని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమెతెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించక పోయినా క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని అన్నారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా ఈ కార్యక్రమంలో బసవతా రకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్యూట్ డాక్టర్లు, సిబ్బంది, డా. మల్లికార్జున్, డిఎంహెచ్ఓ డా. జయచంద్ర మోహన్,డా.అనుదీప్, డాక్టర్లు, ఆయా సబసెంటర్‌ల వైద్యులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేట హోటళ్లపై పురపాలక అధికారుల ఆకస్మిక తనిఖీలు



హోటల్‌లో చికెన్, మటన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**నారాయణ పేట, అక్టోబరు 25 ప్రభాతవార్త:** నారాయణ పేట పట్టణ కేంద్రంలోని హోటళ్లలో పరిశుభ్రత మరియు ఆహార నాణ్యతపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పురపాలక సంఘ అధికారులు స్థానిక జీషాన్, హిమాలయ రెస్టారెంట్లపై అధికారులు ఆకస్మిక దాడులు చేసి ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీషాన్‌రెస్టారెంట్‌లో చేపలు,చికెన్, మటన్ మాంసాలను పరిశీలించగా చేపల మాంసం గడువు తేదీలను పాటించకుండానే ఫ్రిజ్‌లో నిల్వ ఉంచినట్లు గుర్తించారు, అలాగే తాజా మాంసాన్ని సరైన విధంగా నిల్వచేయకపోవడం కూడా వెల్లడైంది, హిమాలయ రెస్టారెంట్‌లో తనిఖీ చేసిన అధికారులు ఉడికించి కాల్చిన చికెన్‌ను ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి అదే మాంసాన్ని మరుసటి రోజు ప్రజలకుసరఫరా చేస్తున్నట్లు గుర్తించారు,తనిఖీల్లో భాగంగా చేపల మాంసం, కాల్చిన చికెన్ మాంసం నమూనాలను సీజ్ చేసి హైదరాబాద్ ల్యాబ్‌కు పరీక్షల కోసం పంపించారు. ల్యాబ్ రిపోర్టులు అందిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ప్రజలు కూడాఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని నాసిరకం ఆహారం అందించే హోటళ్లను అధికారులకు సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్‌కుమార్‌తో పాటు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



హోటల్‌లో తయారవుతున్న వంటకాలను పరిశీలిస్తున్న అధికారులు

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
### జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ

**అలంపూర్ అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ అన్నారు. శనివారం అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వ్యక్తుల మధ్య తగాదాలు ఏర్పడినప్పుడు గొడవలు పడకుండా కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలని, ప్రస్తుతం ఉన్న వ్యవస్థలో ప్రతి ఒక్కరికి న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.18 సంవత్సరాలు నిండని చిన్నారులకు, ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, బాలికలకు బాల్య వివాహాలు చేయడం నేరమని, అలా చేసిన తల్లిదండ్రులు, వారికి సహకరించిన వారు కూడా శిక్షార్హులవుతారు అన్నారు. విద్యార్థులకు మొబైల్ ఫోన్లు ఇవ్వరాదని, విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల పారిన పడితే పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు, న్యాయవాదులు నారాయణరెడ్డి, గజేంద్ర గౌడ్, మధు, అప్రోజ్, చైతన్య, పంచాయితీ కార్యదర్శి రవితేజ, ఏఈఓ నీలిమ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు
### నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను



ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన దృశ్యం

**నారాయణపేట, అక్టోబరు25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు కట్టుదిట్టమైన భద్రత మధ్య భద్రపరిచినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. ఆయన గోడౌన్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఇది సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీల్స్‌ను పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయని తెలిపారు.అదనపు కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు.భద్రతా వ్యవస్థను మరింతబలోపేతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్‌డిఓరామచందర్‌నాయక్, కలెక్టరేట్‌ఎన్నికల విభాగం అధికారులు అఖిల ప్రసన్న, రాణి దేవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సదర్ ఉత్సవాలు
■ ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు





దున్నపోతుల విన్యాసాలు

**దామరగిద్ద, అక్టోబరు25 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కనక రాయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. సదర్ ఉత్సవాలతో గ్రామంలో కోలాహలం నెలకొంది. దీపావళి తర్వాత ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను జరుపుకోవడం అనవాయితీగావస్తుంది. అందంగా అలంకరించిన దున్నపోతులను డీజే పాటలకు అనుగుణంగా ఆడిస్తూ విన్యాసాలు చేయించారు. వేడుకలను చూడటానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అనంతరం గ్రామపంచాయతీల ఏర్పాటు చేసిన వేదికలో నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్యయాదవ్, పలువురు నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పిడుగుశ్రీనివాస్, దేవారి వెంకటప్ప,గడ్డమీదిఅంజి, కనకప్ప, బాలరాజ్,ఉషనప్ప,వివిధ పార్టీ నాయకులు భీమయ్య గౌడ్, కనికిరెడ్డి,గోపాలరావు, ఖాజామియా, బసిరెడ్డి, వెంకటప్ప, ఆనంద్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దామరగిద్ద, అక్టోబరు25 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో పిఎసిఎస్ వద్ద వడ్ల కొనుగోళ్ల కేంద్రాన్ని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది తెలియజేశారు. రైతులు ఎవ్వరు దళారుల వద్ద అమ్మకుండా కొనుగోలు కేంద్రాల దగ్గరనే అమ్మి కనీస మద్దతు ధర, బోనస్ పొందాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమం పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్,శ్రీనివాస్, నాగప్ప,తమ్మలి రఘు పాల్గొన్నారు.



### పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్
## రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

వివరాలను గుర్తించి ఏ కేటగిరీలో మొబైల్ యాప్ ద్వారా బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్ల ద్వారా నిర్వహించే ప్రక్రియలను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారాఅన్ని జిల్లాల కలెక్టర్లు,ఈ.ఆర్.ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. రానున్న 6 రోజుల్లో సూపర్వైజర్లు బిఎల్ఓ, పరిధిలోని రోజుకు 2 పోలింగ్ కేంద్రాల్లో ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో బిఎల్ఓలకు శిక్షణ అందించి ప్రక్రియను సజావుగా పూర్తి చేసినందుకు అని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.2002 ఓటరు జాబితాతో 2025 జాబితాను ఆధారంగా ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై సూపర్వైజర్లు,బీ.ఎల్.ఓలకు శిక్షణలు అందిస్తామని తెలిపారు. నాగర్‌కర్నూల్ వీడియో సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, నాగర్‌కర్నూల్ ఆర్టీవో సురేష్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, అచ్చంపేట ఆర్డిఓ మాధవి, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్‌రెడ్డి,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, అన్ని మండలాల తాహసిల్దార్లు ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మారనున్న రోడ్ల రూపురేఖలు

(మొదటి పేజీ తరువాయి)

యాన్యుటీమోడల్ (హ్యామ్)పథకంలో భాగంగా అభివృద్ధి చేయడానికి ఎంపిక చేసిందని శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. హ్యామ్ పథకంలో భాగంగా కొత్త రోడ్లఫార్మేషన్, సీసీరోడ్లు, బీటీరోడ్లను వేయడం జరుగుతుందన్నారు. హ్యామ్ తొలి విడతలో భాగంగా ప్రస్తుతం నవాబుపేట మండలంలో3,బాలానగర్ మండలంలో4,రాజాపూర్ మండలంలో 4, జడ్చర్ల మండలంలో 4, మిడ్జిల్ మండలంలో 3, ఊర్కొండ మండలంలో 2 రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెప్పారు. హ్యామ్ రోడ్లలో రెండో విడతలోనూ, ఆర్ అండ్ బీ శాఖ ద్వారా చేపట్టే హ్యామ్ రోడ్లలోనూ జడ్చర్ల నియోజకవర్గానికి మరిన్ని రోడ్ల నిర్మాణాలు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## ఎలాంటి ఆటంకం లేకుండా ఇంటి బిల్లులు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం లేదని విడతల వారీగా 5 లక్షల రూపాయలు మీ అకౌంట్లోనేజమవుతాయని దళారులను నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, బాలరాజు, మల్లేష్, నరసింహ, యాదగిరి, సురేందర్ గౌడ్, వేణు గౌడ్, మన్యం, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

**తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...**

పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామంలో శనివారం కురిసిన వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని వనపర్తి శాసనసభ్యుల తూడి మేఘారెడ్డి పరిశీలించారు.రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతలు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ నిర్మించాలని వినతి



**దామరగిద్ద, అక్టోబరు 25 ప్రభాతవార్త:** వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ ఏర్పాటలో భాగంగా దామరగిద్ద మండల కేంద్రంలో రైల్వే స్టేషన్‌ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం బృందం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోషి, కనకప్ప, మహేష్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కార్తిక దీపోత్సవం

**అలంపూర్ అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్భంగా సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం,ఏకాదశి, పౌర్ణమి, అమావాస్య తిథులలో సాయంత్రం 6:00 గంటలకు దీపోత్సవం కార్యక్రమం నిర్వహించబడును, అని ఆలయ ఈఓ దీప్తిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈ.ఓ. మాట్లాడుతూ,భక్తులకుదేవస్థానము తరఫున ఉచితంగా ప్రమిదలు, నూనె,వత్తులు ఇవ్వబడును. అని దీపోత్సవం అనంతరం మహిళా భక్తులకు దేవస్థానము తరఫున పసుపు, కుంకుమ, తాంబూలము, నిమ్మకాయలు ప్రసాదంగా ఇవ్వబడును.అలాగే ప్రతి కార్తీక సోమవారము, పౌర్ణమి తిథులలో మొదటి సారిగా సాయంకాలము గోపూజకార్యక్రమం నిర్వహించబడనున్నారు.కావున ఈ కార్యక్రమం లందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు.అని తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం
◆ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి
◆ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామం వద్ద వడ్ల కొనుగోళ్ల కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్ ప్రారంభించారు. మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎప్పటికి రైతులకు అందుబాటులో ఉండే పార్టీ అని రైతుల పార్టీ అని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు రంజిత్‌రెడ్డి, ఫయాజ్,ఐకేపీ అధికారినారాయణ, వ్యవసాయ ఏఈవో యోగేశ్వర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి అరవింద్,కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు లింగప్ప, ప్రభాకర్, లక్ష్మి నారాయణ, రాఘవేంద్రప్ప, ఆంజనేయులు, నారాయణ, వెంకటప్ప, గోకరప్ప పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాను ఎస్ఐఆర్‌తో పకడ్బందీగా మ్యాపింగ్ చేయాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్టోబరు25 ప్రభాతవార్త:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025ఓటర్ జాబితాను 2002 ఎస్ఐఆర్ తో పకడ్బందిగా మ్యాపింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్రఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్‌రెడ్డి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. 2002లో చేసిన ఎస్ఐఆర్‌తో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు

ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియలు బూత్ స్థాయి అధికారులతో వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. వీసీ అనంతరం తహసీల్దార్ లతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ పై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చి, ఎన్నికల కమిషన్ సూచనలు ప్రకారం 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్ఐఆర్‌తో బిఎల్ఓ యాప్ ద్వారా వెరిఫై పకడ్బందీగా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఈఆర్వో, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ, పంచాయితీ కార్యదర్శులు, సూపర్‌వైజర్లతో రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించాలని ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని వచ్చే శనివారి నాటికి ఎస్ఐఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. సమావేశంలో ఆర్డివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గజవాహనంపై ఊరేగిన వెంకటేశ్వరుడు


గజవాహనంపై ఊరేగుతున్న వెంకటేశ్వరస్వామి

**మహబూబ్‌నగర్ (చిన్న చింతకుంట), అక్టోబరు25 ప్రభాతవార్త:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ కురుమూర్తి స్వామి గజవాహనంపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత కురుమూర్తి స్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ పూలతో అలంకరించిన పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి సన్నిధి నుంచి మోకాళ్ళ గుండు వరకు స్వామివారు ఊరేగుతూ భక్తుల దర్శనమిచ్చారు. స్వామివారిని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగుల మందుల తయారీ కేంద్రంపై దాడి

### తయారీదారుడుపై కేసు నమోదు

**అయిజ అక్టోబర్ 25,ప్రభాతవార్త;** మండల పరిధిలోని పులికల్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నకిలీ పురుగుల మందులు తయారు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం పోలీసులు మరి వ్యవసాయ శాఖ అధికారులు పురుగుమందుల కేంద్రంపై దాడి చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పులికల్ గ్రామంలో సూపర్ సింబోలా మైక్రోన్యూట్రింట్ కంపెనీ పేరు పెట్టి నకిలీ మందులు తయారు చేస్తున్న నిర్వాహకుడు బత్తిని వీరేష్ ఎలాంటి అనుమతులు లేకుండా 25 రకాల పురుగు మందులు తయారు చేస్తున్నట్లు గుర్తించామని. ఈ దాడులలో 4,66,800 విలువ గల పిచికారి మందులను స్వాధీనం చేసుకొని నిర్వాహకుడు వీరేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు శాంతినగర్ సి ఐ టాటా బాబు తెలిపారు. దాడులలో మండల వ్యవసాయ శాఖ అధికారి జనార్ధన్, ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి


ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న రవికుమార్

**బిజినేపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి అని డిప్యూటీ తహసిల్దార్ చిక్కుడు రవికుమార్ సూచించారు. చిన్నపీరు తాండ గ్రామపంచాయతీ పరిధిలోనీ ఫుల్ సింగ్, భీముని తండాల్లో శనివారం పర్యటించారు. నిర్మాణ పనుల నాణ్యతను, నిర్మాణ వేగాన్ని అవసరమైన సౌకర్యాల పరిస్థితిని విశ్లేషించారు. గ్రామ స్థాయిలో నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి, పనుల నాణ్యత, లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందుతున్న తీరు గురించి సంబంధిత అధికారుల నుండి సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చిన్నయ్య, అశోక్, నాయకులు మూడవత్ గోవిందు, మాన్య నాయక్, మునీందర్, శ్రీను, గోపాల్, దీపక్, గుజ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం


రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**పెబ్బేరు, అక్టోబరు 25 ప్రభాతవార్త:** సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, విధి నిర్వహణలో తమ ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది. కావున పెబ్బేర్ ఎస్ఐ యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేర్ మండల యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. అత్యధికంగా 34 వ సారి రక్తదానం చేసినటువంటి శివకుమార్‌ని శాలువాతో సత్కరించడం జరిగింది. శివకుమార్ 34 సారి, శశిధర్ గౌడ్ 16వ,గంధం శివకుమార్ 13వ,సుగూర్ శివ 8 వ,వీర శేఖర్ 5వ, వీరిని వనపర్తి ఎస్పీ,పెబ్బేర్ ఎస్ఐ యుగంధర్ రెడ్డి అభినందించారు.

## అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మహబూబ్‌నగర్,అక్టోబర్25,ప్రభాతవార్త:** యూనివర్సిటీలో మంచి నైపుణ్యం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, వారి సేవలను సక్రమంగా ఉపాయోగించుకోవాలని పీయూ పిజి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి అన్నారు. అకాడమిక్ ఆడిటరియంలో ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఒరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ పిజి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. పాలమూరు విశ్వవిద్యాలయం లో లైబ్రరీ, కంప్యూటర్స్, ఆసియాలోనే నెంబర్ 2 సింతటిక్ ట్రాక్ ఉందని, విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ డాక్టర్.జావీద్ మహమ్మద్ ఖాన్, డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్, నాగసుధ, డాక్టర్, అరుంధతి రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి

## పత్తి కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల టౌన్ అక్టోబర్ 25, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని బాలాజీ జీన్నింగ్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీసీఐ కొనుగోలుకు కేంద్రానికి వచ్చే రైతులకు అధికారులు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. కిసాన్ యాప్‌లో ఆన్లైన్ చేసుకునే విధానంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ యాప్‌లలో రైతులకు అంతటెక్నాలజీ ఇంకా పెరగలేదని ఈ యాప్ ప్రక్రియ రైతులకి ఇబ్బందికరంగా లేకుండా చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. సిసిఐ కొనుగోలు కేంద్రం వల్ల రైతులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు..ఈ యాప్ విధానాన్ని రద్దు చేసి, గతంలో లాగా కొనుగోళ్లను సరళీకృతం చేయాలని కోరారు.డైరెక్ట్‌గా వచ్చి, వాహనంలో పత్తిని వేబ్రిడ్జ్‌పై తూకం వేసి, వారి అకౌంట్‌లో డబ్బులు పడే విధానాన్ని పునః ప్రారంభించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పునారాలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మల్దకల్ పాక్స్ చైర్మన్ తిమ్మారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ చైర్మన్ బందారి భాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్‌కుమార్, ప్రతాప్ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సత్యారెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు సోమన్న, అంజి పాల్గొన్నారు.


పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### - జూనియర్ సివిల్ జడ్జి భావన

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25,ప్రభాతవార్త:** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుపై దృష్టి పెట్టాలని జూనియర్ సివిల్ జడ్జి భావన సూచించారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని చైతన్య హైస్కూల్లో న్యాయఅవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఫోక్సో, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ,బాలలచట్టాలు, హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన పెంచుకొని ఇంట్లో కుటుంబాన్ని సక్రమ మార్గంలో తీర్చిదిద్దుకునేలా కృషి చేయాలని సూచించారు. సీనియర్ న్యాయవాది రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. వాహనాలను పిల్లలకు ఇవ్వవద్దని,తద్వారా అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నారని అన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే చట్టపరంగా తల్లిదండ్రులు లేదా వాహనాలు ఇచ్చినవారు శిక్షార్హులు అవుతారని అన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులుయోగేశ్వర్ రాజ్ యాదవ్, మల్లారెడ్డి, అశోక్‌గౌడ్,పిఎల్‌వి నాగభూషణం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి భావన

## రేపు మద్యం దుకాణాల లక్కీడ్రా

◆ టెండర్‌దారులు ఉదయం 9 గంటలకే చేరుకోవాలి
◆ మహబూబ్‌నగర్ జిల్లా నిషేధ ఎక్సైజ్ అధికారి సుధాకర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు25,ప్రభాతవార్త:** జిల్లాలో ఏ4 దుకాణాల కోసం లాట్లడ్రా రేపు (సోమవారం ) ఉదయం 11 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని మహబూబ్‌నగర్ జిల్లా నిషేధ ఎక్సైజ్ అధికారి సుధాకర్ తెలిపారు. అసౌకర్యాన్ని నివారించడానికి దరఖాస్తుదారులు ఉదయం 9గంటల లోపు వేదిక వద్దకు చేరుకోవాలని సూచించారు. అసలు రసీదుతో పాటు ప్రవేశ పాస్" చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువును తీసుకురావాలన్నారు. మొబైల్ ఫోన్‌లను హాల్‌లోకి అనుమతించరని,లాట్ల డ్రా ద్వారా ఎంపిక చేయబడిన విజయవంతమైన దరఖాస్తుదారులు అదే రోజు లేదా మరుసటి రోజు షాప్ ఎక్సైజ్ పన్ను యొక్క మొదటి వాయిదాను చెల్లించాలని తెలిపారు. డీపీఈవో నుండిషాప్ కేటాయింపు నిర్ధారణ లేఖను తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను పాటించి,డ్రా ప్రక్రియను సమర్థ వంతంగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. మహబూబ్‌నగర్ నూతన సమీకృత సముదాయ భవనం (ఐడీవోసీ)లోని సమావేశ మందిరంలో డ్రా ప్రక్రియ నిర్వహించనున్నారు.



మహబూబ్‌నగర్ జిల్లా ఎక్సైజ్ అధికారి సుధాకర్

## నూతన ఆవిష్కరణలతో రైతుకు మేలు

### టారో ఎలక్ట్రిక్ మోటార్ ట్రైనింగ్ ప్రోగ్రామర్ రాజు

**పెబ్బేరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ప్రస్తుత తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని టారో కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ ట్రైనింగ్ మేనేజర్ రాజు అభిప్రాయపడ్డారు. టారో కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ల డీలర్ నియామక సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని స్థానిక ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్ లో ఎలక్ట్రిక్ రంగంలో మోటార్ రిపేర్ చేయు మెకానికులకు శిక్షణ కార్యక్రమాన్ని డీలర్ పరిచయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ప్రోగ్రామర్ రాజు మాట్లాడుతూ రైతులకు పంట పొలాల దగ్గర బోరు బావులు లేదా మోటర్లు వానాకాలం, శీతాకాల పరిస్థితులలో వారి కంపెనీ నూతన టెక్నాలజీ తో తయారు చేసిన స్టార్టర్‌ని రైతులకు పరిచయం చేసిందన్నారు. ఈ స్టార్టర్ నీ రైతు ఇంటి దగ్గరే కూర్చొని నాలుగు విభాగాలలో సెల్‌ఫోన్లోని సిమ్ము ద్వారా వైఫై నెట్వర్క్‌తో ఆపరేట్ చేసుకునే టెక్నాలజీ తో కూడిన స్టార్టర్‌ని లాంచ్ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ స్టార్టర్ విలువసుమారుగా 12 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.రైతులు కొన్న తర్వాత స్టార్టర్ లో ఏమైనా సమస్యలు వచ్చినా ఆసమస్యలను పరిష్కరించే దిశగా అందుబాటులోని మోటార్ మెకానిక్‌లకు ఇట్టి స్టార్టర్ పై శిక్షణను ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

## చిరుత పులి మృతి

**నారాయణ పేట, అక్టోబరు 25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా పేరపళ్ల వెళ్ళే అటవీ ప్రాంతంలో ఒక చిరుతపులి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. ఫారెస్ట్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. చిరుత చనిపోయి రెండు మూడు రోజులు కావడంతోదుర్వాసన వస్తుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కమల్ ఉద్దీన్ తెలిపారు. మృతి చెందిన చిరుతపులి వివరాలను నిర్వహించి ఫలితాలను సేకరించారు. వెంటనే అదివెటర్నరీ హాస్పిటల్‌కు తరలించి పోస్టుమార్టం ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకుంటామని వారు తెలిపారు. చిరుత మృతిచెందిన కారణాలపై పరిశీలన జరుగుతోంది.



## గుండె పోటుతో మాజీ సర్పంచ్ మృతి

**లింగాల, అక్టోబరు 25 ప్రభాతవార్త:** అప్పుల బాధ తాళలేక మాజీ సర్పంచ్ మృతి చెందిన సంఘటన లింగాల మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సౌడమోని పర్వతాలు(48) 2019లో బిఆర్ఎస్ పక్షాన నిలబడి సర్పంచుగా గెలుపొందారు. సర్పంచుగా ఎన్నికైన తర్వాత గ్రామ అభివృద్ధి కోసం అనేక రకాల పనులు చేశారు. చేసిన పనులకు బిల్లులురాకపోవడంతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. తనకున్న భూమిని అమ్ముకున్న అప్పులు తీరలేదని తెలిపారు. అప్పులు ఇచ్చిన వాళ్ళు ప్రతిరోజు ఇంటికి వస్తుండడంతో గతనాలుగు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి శనివారం వచ్చి నిద్రిస్తుండగా ఆకస్మికంగా గుండెపోటు రావడంతో 108 అంబులెన్సులో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య అంజమ్మ,ఒక కుమారుడు, కుమార్తెకలరు. కుమార్తె రెండు నెలల క్రితం వివాహం అయినది.ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా ఏలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## విద్యలో ప్రామాణికత,పారదర్శకతే లక్ష్యం

### - పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి ఎన్. శ్రీనివాస్



పత్రాన్ని విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్25,ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో పీజీ అకాడమిక్ రెగ్యులేషన్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి ఎన్. శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు హాజరై పిజి అకాడమిక్ రెగ్యులేషన్ పత్రాన్ని విడుదల చేశారు. ప్రొఫెసర్ జి ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న విద్య,పరీక్షా సంస్కరణలకు అనుగుణంగా సవరించిన నిబంధనల తయారీ అమలులో వారి యొక్క సహాయసహకారాలు అవసరం అన్నారు.అన్ని విభాగాలు, అనుబంధ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యలో మెరుగైన విద్యాపరమైన పారదర్శకత, ప్రమాణీకరణ, నాణ్యతను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ డాక్టర్ ఎన్. చంద్రకిరణ్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే. ప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యం. కృష్ణయ్య కమిటీ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా నడిరోడ్డు పై గుంత

**ఖిల్లాగణపురం అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కి మియానపల్లి నుండి అప్పరెడ్డిపల్లి వెళ్లే ప్రధాన రహదారిపైన కల్వర్ట్ క్రింద గుంతపడి ప్రమాదాలకు నిలయంగా మారింది. గతంలో నల్లగట్ల నుండి వర్షం నీటి వరదవచేదని గత కొన్ని సంవత్సరాలుగా పక్క భూముల రైతులు వాగు పొలాన్ని సాగు చేయడంతో చిన్నపాటి కల్వర్టుగుండా వర్షం నీరుపోవడానికి ఏర్పాటు చేశారుగతనెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు కల్వర్టు కుంగి పోవడంతో నడిరోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. ఒక వైపు రోడ్డు మలుపు ఉండడం అక్కడే గుంత ఏర్పడడంతో ప్రమాదానికి నిలయంగా మారింది. పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకుని వెంబడి గుంతను మూసి వేయాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.



## లక్ష్యం ఎంచుకొని కష్టపడాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో చెత్తాచెదారం గమనించి తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.పరిసరాలు శుభ్రంగా లేకపోతే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. బయట ఆడుకుంటున్న విద్యార్థుచేతి గోళ్ళు గమనించి పెరిగిన వెంటనే తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. పదవ తరగతి చదువుతున్న తరగతి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై అవగాహన కలిగి ఉండాలని, గణిత శాస్త్రం,భౌతిక శాస్త్రం సబ్జెక్టులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షల్లో 100ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులతో బోధనాభ్యాసన పై చర్చించి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పి.హెచ్.సి.లో ప్రతిరోజు ఓ.పి. నమోదు గురించి అడుగగా, 100 నుంచి 150వరకు ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఆసుపత్రిలో లేబర్ రూంను,ల్యాబ్ టెక్నీషియన్, ఐ.పివార్డ్, ఫార్మసీ సందర్శించిపరిశీలించారు.అక్కడున్న సిబ్బంది మాట్లాడుతూ మాకు టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.పి.హెచ్ సి.లో ప్రసవాలు గురించి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

## మహబూబ్‌నగర్ పేరు నిలబెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చదువుకోవాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందని,అది వారికి భారంగా మారే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. జీకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో డిమాండ్ ఉన్న కొత్త కోర్సులను అందుబాటులోకి తెచ్చేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఆల్ మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , నాయకులు మల్లు అనిల్ కుమార్ రెడ్డి, గోనెల శ్రీనివాస్, ఖాజా, రాజు గౌడ్, గోవింద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉద్యోగాలు మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలి

**నారాయణ పేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకుల సంస్థల్లో మిగిలిన ఖాళీ ఉద్యోగాలను గురుకుల వ్రాత పరీక్షల్లో తదుపరి మెరిట్ సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలని అభ్యర్థులు ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డికి హెచ్ నరసింహ చిన్నారెడ్డి శివరాజ్ రాకేష్ రాజు ఖలీమ్ పాషా వినతి పత్రం సమర్పించారు. వారు మాటాడుతూ 2023లో నిర్వహించిన పరీక్షల అనంతరం డియల్ జెఎల్ పీజీటీ టిజీటీ విభాగాల్లో ఒకరికి బహుళ నియామకాలు రావడం వల్ల సుమారు 1800 పోస్టులు ఖాళీగా మిగిలాయని తెలిపారు. హైకోర్టు 22సెప్టెంబర్ 2025న ఈపోస్టులను మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం ఇంకా స్పందించలేదని ఆవేదనవ్యక్తం చేశారు. గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారు కోరారు.


అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

**నర్వ, అక్టోబరు 25 ప్రభాతవార్త:** నర్వ మండల పరిధిలో ని ఎల్లంపల్లి గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, హనుమాన్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం భూమిపూజ చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులందరు స్థలాన్ని పరిశీలించి ఆ స్థలంవద్ద టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన దేశానికి రాజ్యాంగాన్ని అందించారని,దేశాభివృద్ధికి అంబేద్కర్ దిశానిర్దేశం చేశారని తెలిపారు .ప్రపంచం గర్వించదగ్గ గొప్పమేధావి బాబాసాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మన గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ


కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మద్దూరు, అక్టోబరు25 ప్రభాతవార్త:** మద్దూరు మండల తహసిల్దార్ కార్యాలయంక్ష శనివారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ 1కోటి 58 లక్షల రూపాయలు విలువగల 158 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను మార్కెట్ చైర్మన్ ముద్ది బీములు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పిఎసిఎస్ గూళ్ళ నర్సింహులు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకుంటుందన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ మహేష్ గౌడ్, గిర్దవరి అమరేందర్ శెట్టి, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ కో ఆప్షన్, ఇబ్రహీం, పల్లెర్ల సంజీవ్ గౌడ్, డా"వెంకట్ రాములు, వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మహబూబ్‌నగర్ (చిన్న చింతకుంట) అక్టోబరు 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పల్లమర్రి గ్రామ శివారులోని ఊకచెట్టు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలి స్తున్న ట్రాక్టర్‌ను పోలీస్ సిబ్బంది యాదయ్య వరద రాజులు పట్టుకున్నారు. బ్లూ కోర్ట్ డ్యూటీలో తిరుగుతుండగా శుక్రవారం సాయంత్రం పల్లమర్రి నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టీజీ 06 5824 నంబర్‌గల ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్ యేసామోని ఆంజనేయులను అదుపులకు తీసుకున్నట్లు ఎస్సై కృష్ణ ఓబుల్‌రెడ్డి శనివారం తెలిపారు. ట్రాక్టర్‌ను తహసిల్దార్ ఎల్లన్నకు అప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు.

